andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.2 ; కనిష్ఠం 24.5
నిర్మల్ జిల్లా వార్తలు
6
ఆదివారం 1 సెప్టెంబరు 2024



సదర్‌మాట్ బ్యారేజీ ఇదే...



విద్యుత్ పనులకు దాఖలు కాని టెండర్లు

- సదర్‌మాట్ ఎలక్ట్రిఫికేషన్ నోటిఫికేషన్‌లకు స్పందించని కాంట్రాక్టర్లు
- మూడోసారి కూడా ముందుకు రాని గుత్తేదారులు
- గిట్టుబాటు కాదు ధరలు పెంచాలంటూ డిమాండ్
- పెంపునకు మరోసారి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

నిర్మల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని పొన్కల్ వద్ద నిర్మించిన సదర్‌మాట్ బ్యారేజీ ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి టెండర్‌ల ప్రక్రియ ముగియడం లేదు. గతంలో రూ.13కోట్ల అంచనాలతో టెండర్‌లు పిలిచినప్పటికీ ఆ ధరలకు అనుగుణంగా టెండర్‌లు దాఖలు చేసేందుకు ఏ ఒక్క గుత్తేదారు ముందుకు రాలేదు. దీంతో అధికారులు మరోసారి ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సారి కనీసం ఒకరో ఇద్దరో గుత్తేదారులు టెండర్‌లు దాఖలు చేయవచ్చని అధికారులు భావించారు. కాగా మరోసారి కూడా అధికారులకు నిరాశ ఎదురైంది. మూడోసారి జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌కు కూడా ఏ ఒక్క గుత్తేదారు స్పందించలేదు. టెండర్‌ల దాఖలుకు శనివారం చివరిరోజు అయినప్పటికీ ఒక్క షెడ్యూల్ కూడా దాఖలు కాకపోవడంతో రిజర్వాయర్ పనులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఏర్పడుతోంది. అయితే మూడుసార్లు టెండర్‌లు నిర్వహించినప్పటికీ ఒక్క గుత్తేదారు కూడా టెండర్ దాఖలు చేయకపోవడానికి అసలు కారణమేమిటన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. మొదట్లో రాజకీయ కారణాలతో గుత్తేదారులు టెండర్‌లు దాఖలు చేసేందుకు వెనకడుగు వేశారన్న ప్రచారం జరిగింది. అయితే సంబంధిత అధికారులు గుత్తేదారులు మాత్రం ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి టెండర్‌లు దాఖలు కాకపోవడానికి ఆ పనులకు సంబంధించి రూపొందించిన అంచనాలు అత్యంత తక్కువగా ఉన్న కారణంగానే కాంట్రాక్టర్‌లు ముందుకు రావడం లేదంటున్నారు. కనీసం 30శాతం మేరకైనా అంచనాలు పెంచితేనే కాంట్రాక్టర్‌లు ఎలక్ట్రిఫికేషన్ పనులు చేసేందుకు ముందుకు రావచ్చని పేర్కొంటున్నారు. అయితే మూడుసార్లు కూడా ఎలక్ట్రిఫికేషన్ కాంట్రాక్టర్‌లు పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు దీనిపై సమీక్షించారు. అలాగే రిజిస్టర్డ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌లతో అంచనాలపై చర్చించారు. చివరకు ప్రస్తుతం ఉన్న రూ. 13కోట్లకు అదనంగా మరో రూ.5 కోట్లను కలిపి మొత్తం రూ.18 కోట్లతో తాజాగా అంచనాలు రూపొందించడమే కాకుండా మరోసారి టెండర్ ప్రక్రియను నిర్వహించాలని ఇరిగేషన్ అధికారులు భావిస్తున్నారు.

కాంట్రాక్టర్‌లు ముందుకు రాకపోవడంపై సందేహాలు

ఇదిలా ఉండగా మూడుసార్లు సదర్‌మాట్ బ్యారేజీ ఎలక్ట్రిఫికేషన్ పనుల కోసం టెండర్‌లు ఆహ్వానించినప్పటికీ రిజిస్టర్డ్ కాంట్రాక్ట్ ఏజెన్సీలు ఈ పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడంపై నిన్నా మొన్నటి వరకు అనేక రకాల సందేహాలు వ్యక్తమయ్యాయి. మొదట్లో ఈ ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి కొన్ని రాజకీయ ఒత్తిడులు కూడా ప్రభావం చూపాయన్న ప్రచారం జరిగింది. కొంతమంది బడానేతలు పర్సంటేజీల పేరిట అటు అధికారులు పనులకు చేపట్టేందుకు ముందుకు వస్తున్న కాంట్రాక్టర్‌లపై పరోక్షంగా ఒత్తిళ్లు తెచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. జిల్లాలో చేపట్టిన సదర్‌మాట్ బ్యారేజీ ఎలక్ట్రిఫికేషన్ పనుల కోసం ప్రభుత్వం ఇటీవలే రూ.13 కోట్లను మంజూరు చేయడంతో అటు రాజకీయ నేతలు ఇటు ఎలక్ట్రికల్ గుత్తేదారుల దృష్టి కేంద్రీకృతమైందంటున్నారు. కొంతమంది రాజకీయ నేతలు ఇరిగేషన్ అధికారులపై కూడా పర్సంటేజీల కోసం ఒత్తిడులు తీసుకువచ్చారన్న ప్రచారం జరిగింది. అయితే 2016 సంవత్సరంలో బ్యారేజీ నిర్మాణ సమయంలో రూపొందించిన అంచనాలను పెంచకుండా యథావిధిగా వాటినే అమలు చేయడంతో గుత్తేదారులు ఈ పనుల చేపట్టేందుకు వెనకడుగు వేశారంటున్నారు. ప్రస్తుతం ధరలన్నీ రెండింతలు పెరిగిపోవడంతో పాత అంచనాలతో పనులు చేపట్టడం సాధ్యం కాదంటూ పలువురు కాంట్రాక్టర్‌లు సర్కారు దృష్టికి తీసుకువచ్చారు.

ఎలక్ట్రిఫికేషన్ పనులకు పెరగనున్న అంచనాలు

మొత్తం సదర్‌మాట్ బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి ఎలక్ట్రిఫికేషన్ పనుల కోసం 2016 సంవత్సరంలో అధికారులు రూ. 13 కోట్ల అంచనాలను సిద్ధం చేశారు. భూసేకరణ, రిజర్వాయర్ నిర్మాణం, గేట్ల నిర్మాణ పనులకు అదనంగా ఈ ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి అప్పటి ధరల ప్రకారం అంచనాలు తయారు చేశారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడిచిపోవడంతో ఎలక్ట్రికల్ సామాగ్రికి సంబంధించిన ధరలన్నీ రెండింతలు పెరిగిపోయాయి. అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా మరోసారి అంచనాలు తయారు చేయకుండా ఇరిగేషన్ అధికారులు పాత ధరలనే వర్తింపజేస్తామంటూ స్పష్టం చేయడమే కాకుండా మూడు సార్లు టెండర్‌లను ఆహ్వానించింది. అయితే పాత అంచనాలను చూసి ఏ ఒక్క కాంట్రాక్టర్ కూడా టెండర్ షెడ్యూల్‌లను కొనుగోలు చేయలేదు. ఈ టెండర్ ప్రక్రియకు శనివారం చివరి రోజైనప్పటికీ గుత్తేదారులు ముందుకు రాని కారణంగా ఆ నోటిఫికేషన్ నిలిపివేశారు. ప్రస్తుతం వారం పదిరోజుల్లో పెంచిన ధరలతో అంచనాలు రూపొందించి మళ్లీ టెండర్‌లను పిలిచేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో రిజర్వాయర్ పనులు అర్ధాంతరంగానే స్తంభించిపోనున్నాయి. ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి కావాలంటే కనీసం ఐదారు నెలలు కావచ్చని అప్పటి వరకు ఈ రిజర్వాయర్ ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించడం సాధ్యం కాకపోవచ్చని అంటున్నారు.

బాసర అమ్మవారిని దర్శించుకున్న

మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు

బాసర, ఆగస్టు, 31: బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని మహారాష్ట్ర ఔరంగాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు నితిన్ బీ, సూర్యవంశీ, శైలేష్ పీ బ్రహ్మే దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తులకు ఆలయ పండితులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకొని వారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారి వెంట బాసర ముథోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ తదితరులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన కదిలి, కాల్వ ఆలయాలు





కదిలిలో అభిషేకాలు.. కాల్వలో లక్ష్మీ నరసింహస్వామి దర్శనాలు

దిలావర్‌పూర్, ఆగస్టు 31 : శ్రావణమాసం చివరి శనివారం భారీగా వచ్చిన భక్త జనంతో మండలంలోని కదిలి, కాల్వ ఆలయాలు కిటకిట లాడాయి. కదిలి పాపహరేశ్వర స్వామిని, మాతాన్నపూర్ణేశ్వరి దేవిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో బారులు తీరారు. స్వామివారికి అభిషేకం పూజలు చేశారు. కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మహావట వృక్షాన్ని దర్శించుకుని ప్రదక్షిణలు చేశారు. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు భైంసా మండలం సుంక్లీ గ్రామానికి చెందిన బలిజ సంఘం వారు అన్నదానం చేశారు. దేవస్థానం చైర్మన్ వెంకట్ రావు పటేల్, ప్రధాన పూజారి పంచాక్షరి, తదితరులు పాల్గొన్నారు.

కాల్వ ఆలయంలో భక్తుల కోలాహలం...

కాల్వ అడవుల్లో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణం భక్తులతో కోలాహలంగా మారింది. వేలాదిగా భక్తులు తరలివచ్చి శ్రీ లక్ష్మీ సమేత నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొంత మంది భక్తులు ఆలయ పరిసరాల్లో వంట చేసుకుని స్వామివారికి నైవేద్యం సమర్పించారు. దేవస్థానం చైర్మన్ ఉజరం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



సామూహిక సత్యనారాయణ వ్రతం

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : నిర్మల్‌లోని హరిహర క్షేత్రంలో గల రామా సత్య నారాయణ స్వామి ఆలయంలో శ్రావణమాస చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 121 మంది దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నారు. సమీప ప్రాంత ప్రజలు ఆలయానికి తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ మురళీధర్‌రెడ్డి దంపతులు భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఆలయ గురుస్వామిమూర్తి, కోశాధికారి సామల వేణుగోపాల్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు.

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

- కడెం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద
- 4 గేట్లు ఎత్తివేత



ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని వదులుతున్న దృశ్యం

నిర్మల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా పలుచోట్ల శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. దీంతో కడెం ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టులోకి 13,318 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన అధికారులు శనివారం సాయంత్రం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేశారు. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో నాలుగు వరద గేట్ల ద్వారా 27,296 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700ల అడుగులు కాగా ప్రస్తుతం 698.550కు చేరింది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 7.603 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.227 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు చేరి ప్రాజెక్టు నిండుకుండ లాగా మారడంతో ప్రాజెక్టు వద్ద అధికారులు పరిస్థితిని సమీక్షించారు.

యూనిక్ పోల్ నెంబరింగ్ వేగవంతం చేయాలి : ఎస్ఈ

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : యూనిక్ పోలింగ్ నెంబరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ట్రాన్స్‌కో ఎస్ఈ శ్రీనివాస్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. కేబుల్, బ్రాడ్‌బాండ్ ఆపరేటర్లు క్రమబద్ధంగా సరిచేసుకోవాలన్నారు. తద్వారా బ్రేక్‌డౌన్ పునరుద్ధరించే సమయంలో ఇబ్బందులు తలెత్తవని అన్నారు. వ్యవసాయ సర్వీసులకు పంపు సెట్లకు 30 నుండి 45 రోజుల్లో కొత్త వాటిని మంజూరు చేయాలన్నారు. యాసంగి సీజన్ మధ్యకాలంలో పెండింగ్‌లో ఉన్న కనెక్షన్లు మంజూరు చేయాలని సూచించారు. వినియోగదారుల మ్యానువల్ బిల్లింగ్ తగ్గించాలన్నారు. ఈ నెల 17 నుండి నిర్వహించే ప్రజాపాలనలో గృహజ్యోతి అర్హులను గుర్తించి దరఖాస్తుపై అవగాహన కల్పించాలన్నారు. 500ల వాట్ల కంటే ఎక్కువ లోడ్ ఉన్న వారికి తగిన చార్జీలు చెల్లించి కొత్తవి పొందేందుకు అవగాహన కల్పించాలన్నారు.

'పేదలకు విద్య, వైద్యం అందేలా చూడాలి'

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : సమాజంలో 90 శాతం గల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రజాస్వామ్య బద్ధంగా విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. శనివారం మంజులాపూర్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు ఆర్. రవీందర్ మాట్లాడారు.

భారీ వర్షాలు కురుస్తున్నాయి..

అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 31 : రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో (సెప్టెంబరు 1, 2) ఆది, సోమవారాలు భారీ వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో జిఅల్లలోని ప్రాజెక్టులు, నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, వాగుల పరిసరాలలోకి పశువులను తీసుకెళ్లరాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- నవరాత్రి మండప నిర్వాహకులకు ఎస్పీ సూచనలు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : గణేష్ పర్వదిన నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచించారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. నిర్వాహకులు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా పోలీసు ప్రతీక పోర్టల్ ద్వారా అధికారులు అనుమతినిస్తారన్నారు. అనుమతితో పాటు క్యూఆర్ కోడ్ జారీ చేస్తారని వాటిని మండపం వద్ద అతికించాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఆ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జనం కోసం ప్రతి విగ్రహం వద్ద ఐదుగురికి బాధ్యతలు అప్పగించి ప్రత్యేక టీషర్ట్ ధరించేలా చూడాలన్నారు. శబ్దకాలుష్యం జరుగకుండా బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగకుండా చూడాలన్నారు. డీజేలను ఏర్పాటు చేయవద్దన్నారు. మండపం వద్ద ఒక వాలంటీర్ రోజంతా ఉండేలా చూడాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, పాటలు పాడడం, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం పూర్తిగా నిషేధమన్నారు. విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసి పోలీసు అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు.

అధిక ఫీజులు వసూలు చేసే

ప్రైవేట్ ఆసుపత్రులపై కఠినచర్యలు

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్



మాట్లాడుతున్న డాక్టర్ రాజేందర్

నిర్మల్ చైన్‌గేట్, ఆగస్టు 31 : అధికఫీజులు వసూలు చేసే ప్రైవేట్ ఆసు పత్రులపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010పై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ... క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010, నియమ నిబంధనల 2022 ప్రకారం ఆసుపత్రులను నిర్వహించి సేవలందించాలని కోరారు. ప్రతీ ఆసుపత్రిలో సేవల రుసుములను తెలిపే చార్ట్‌ను ప్రదర్శించాలని, దానికి అనుగుణంగానే రుసుములు తీసుకోవాలని కోరారు. అధికంగా ఫీజులు తీసుకున్నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ఆసుపత్రుల్లో చికిత్సలు అందించే వైద్యుల పేర్లు, వారి అర్హతలు తెలిపే పత్రాలను ప్రదర్శించాలని, వైద్యులు మారినట్లయితే విధిగా జిల్లా వైద్యాధికారికి తెలియజేయాలని కోరారు. ప్రతీ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ వైద్యులు డాక్టర్ చక్రధారి, డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ... ప్రైవేట్ ఆసుపత్రులను నిర్వహించే వారందరూ నియమ నిబం ధనలను పాటించి, చికిత్సలు అందించాలని కోరారు. ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. సేవా భావంతో, సామాజిక స్పృహతో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నియమ నిబంధనల గురించి మెటర్నల్ హెల్త్ నోడల్ అధికారి డాక్టర్ సౌమ్య, డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఇద్రిస్, కార్యక్రమ నిర్వహణ అధికారులు డాక్టర్ నయానారెడ్డి, డాక్టర్ రాజా రమేష్, డాక్టర్ శ్రీనివాస్, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు, మేనేజింగ్ డైరెక్టర్స్, కరస్పాండెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నిర్మల్ అర్బన్, ఆగస్టు 31 : జిల్లాలో ఆరోగ్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డీఎంహెచ్‌వో డా. రాజేందర్ అన్నారు. జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం 3194 ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లాలో ఆరోగ్య సేవల విస్తరణకు ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం జ్వరాలు ప్రబలుతున్నాయని, సిబ్బంది జ్వరాల అదుపునకు కృషి చేస్తున్నారన్నారు. వర్షాకాలం సీజన్ ముగిసే దాకా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా సహకారం అందిస్తానని సంఘ నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కే. కృష్ణమోహన్ గౌడ్, జిల్లా నాయకులు వేణుగోపాల్ రావు, బారె రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, భోజారెడ్డి, రమణారెడ్డి, వెంకటరమణ, సురేష్ రెడ్డి, కిషన్, ప్రసాద్, శుభచరణ్, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధా

లక్ష్మణచాంద, ఆగస్టు 31 : సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను రక్షించాలని తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధారాథోడ్ అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జ్వరాల తీవ్రత పెరగకుండా వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు విస్తృతంగా పర్యటించి డ్రైడేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జ్వరాల తీవ్రతను బట్టి వెంటనే గ్రామాల్లో మెడికల్ క్యాంపులను నిర్వహించాలని తెలిపారు. ఐకేపీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో బయెటెక్స్ స్ప్రేను, ఫాగింగ్‌ను నిరంతరం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, వైద్యాధికారి ప్రత్యూష, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

గాయపడిన జాతీయపక్షి అటవీశాఖ అధికారులకు అప్పగింత



ఎఫ్‌బీవో మీనాకు గాయపడ్డ నెమలిని అప్పగిస్తున్న యువకుడు

దిలావర్‌పూర్, ఆగస్టు 31 : తీవ్రంగా గాయపడిన నెమలిని ఓ యువకుడు కాపాడి అటవీశాఖ అధికారులకు అప్పగించాడు. మండల కేంద్రం నుంచి బన్సపల్లి వెళ్లే రోడ్డు పక్కనున్న పంట పొలాల్లో తీవ్రంగా గాయపడి చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న నెమలిని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన రవి అనే యువకుడు కాపాడి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీశాఖ బీట్ ఆఫీసర్ మీనా నెమలిని స్థానిక పశు వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. అనంతరం నెమలిని చించోలిలోని అటవీ శాఖ పార్క్‌కు తరలించారు. గాయాలు మానే వరకు అటవీ శాఖ సిబ్బంది పర్యవేక్షణలో ఉంటుందని ఎఫ్‌బీవో మీనా తెలిపారు.

ఆక్రమణల తొలగింపు నిర్మల్‌లోను చేపట్టాలి

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్‌లో ఆక్రమణకు గురైన గొలుసుకట్ట చెరువుల కందకాల పైన హైడ్రా మాదిరిగా తొలగించాలని రాష్ట్ర బీజేపీ నాయకుడు రావుల రాంనాథ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... హైడ్రాను తమ పార్టీ స్వాగతిస్తుందన్నారు. గత పాలకులు నిర్మల్‌లో యథేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయలేమని ప్రభుత్వం చేతులెత్తేయడం చేతగాని తనాన్ని నిరూపిస్తుందన్నారు. కబ్జాలకు గురైన స్థలాలను రాబట్టాలని కోరారు. ఇంతకుముందు కబ్జాలకు గురైన స్థలాలను రక్షించాలని కలెక్టర్‌కు వినతిచేసినా చర్యలు లేవన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : పాత బస్టాండ్, రాయల్ బిల్డింగ్, చింతకుంటవాడలో ఆదివారం ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని విద్యుత్ అధికారులు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఆదర్శనగర్, గొల్లపేట, శాస్త్రినగర్, ఇంద్రానగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మరమ్మతుల దృష్ట్యా సరఫరా నిలిపి వేయనున్నారు.

నేడు పెన్షన్

విద్రోహ దినంగా పాటించాలి

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : సెప్టెంబరు 1 ఆదివారం పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హనుమండ్ల భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు. టీజీఈజేఏసీ పిలుపు మేరకు ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం గాన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్, యూపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



కౌన్సిల్ ఎన్నికలు, కెప్టెన్ వైస్ కెప్టెన్ ఎన్నిక

నార్నూర్, ఆగస్టు 31: ఐటీడీఏ పీఓ ఉట్నూర్ ఆదేశాల మేరకు నార్నూర్ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శనివారం కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి. కెప్టెన్ ఆర్.శరన్య, వైస్ కెప్టెన్ ఆర్.అక్షిత ఎన్నికయ్యారు. ఎన్నికల భాగంగా పాఠశాలకు ప్రతీ సంవత్సరం ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు విద్యార్థినులు ఎన్నికల సిబ్బందిగా ఉంటారు. విద్యార్థి స్థాయి నుంచి ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలో తెలియడం ఓటు ఏ విధంగా వేయడం ఎలక్షన్ వలన ఎన్నికల ప్రక్రియ మొత్తం విద్యార్థినులకు తెలుసుకుంటారు. కార్యక్రమం జె.విఠల్, ప్రధాన ఉపాధ్యాయుడు నిలయ, ఆడే విశ్వనాథ్, వనిత, శంకర్, సురేష్‌సింగ్, వంశీ, గంగ, విజయ, అనిత, ఉజ్వల, పీఈటీ శ్రీకాంత్, జాదవ్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే చొరవతో కాలనీలో హైమస్ట్ లైట్లు

నేరడిగొండ, ఆగస్టు 31: మండల కేంద్రంలో స్థానిక ఇందిరమ్మ కాలనీలో హనుమాన్ టెంపుల్, మజీద్ వద్ద బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ చొరవతో రెండు హైమస్ట్ లైట్లను ప్రారంభించిన నేరడిగొండ వీడీసీ చైర్మన్ రవీంద్ర రెడ్డి, మాజీ జడ్పీటీసీ పండరి, ఎండీ సద్ధాం, సురేందర్ రాథోడ్, తిరుపతి, కాలనీ వాసులు. అనంతరం ఇందిరమ్మ కాలనీ వాసులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



బరంపూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గోవింద నామస్మరణతో మార్మోగిన బరంపూర్ తిరుమలకొండ

తలమడుగు, ఆగస్టు 31: తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న బరంపూర్‌కొండ గోవింద నామస్మరణతో శనివారం మార్మోగింది. తలమడుగు మండలంలోని బరంపూర్ కొండపై స్వయంగా వెలిసిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రావణ శనివారం కావడంతో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు మండల వాసులే కాకుండా జిల్లా నలుమూలల నుంచి మహారాష్ట్ర నాందేడ్, కిన్వాట్ యువత మాల్ తదితర దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కేదారేశ్వర్‌రెడ్డి, చైర్మన్ దామోదర్‌రెడ్డి, వ్యాపార వేత్త, సామాజిక కార్యకర్త ప్రేమేందర్‌రెడ్డి, మౌనీష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రంజిత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్, మల్లేష్, రమాకాంత్, శ్రీనివాస్, ఆలయపూజారి స్వస్తిక్ స్వామి, వివిధ గ్రామాలకు చెందిన భజన బృంద సభ్యులు, భజన పాటలను ఆలకించారు.

ప్రతీ ఒక్కరికి పొదుపు ఖాతా ఉండాలి

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: ప్రతి ఒక్కరూ పొదుపు ఖాత కలిగి ఉండి పోదుపును పెంచి ఆర్థిక అభివృద్ధి చెందాలని నాబార్డ్ ఎఫ్ఎల్‌సీ లోకరాంరెడ్డి, ఇంద్రవెల్లి ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ మెస్రం కోసేరావులు అన్నారు. శనివారం మండలంలోని దుబ్బగూడ గ్రామంలో బ్యాంక్ సేవాలపై అవగహన సదస్సు ఏర్పాటు చేశారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న వారికి మహిళ సంఘాల సభ్యులకు బ్యాంక్ సేవాలపై అవగహన కల్పించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందాలన్నారు. ఆదేవిధంగా పీఎం జీవన్ జ్యోతి సురక్ష భీమా మరియు అటల్ పెన్షన్ యోజనాలపై అవగహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బీమా పథకలను చేయించుకోవలన్నారు. ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేసిన ప్రతి రైతులకు తిరిగి స్వల్పకాలిక పంట రుణాలను సహకార బ్యాంక్ ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు.

హస్నాపూర్ గ్రామంలో విషాదఛాయలు

● అనుమానాస్పదస్థితిలో పాలిటెక్నిక్ విద్యార్థిని మృతి


ఉట్నూర్, ఆగస్టు 31: ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్‌కు చెందిన విద్యార్థిని రక్షిత నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం అక్బర్‌నగర్‌లో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చదువుకుంటు శనివారం ఉదయం అక్కడే అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో హస్నాపూర్‌లో విషాదం నెలకొంది. విద్యార్థిని ఉరి వేసుకుని మృతి చెందిందని తల్లిదండ్రులు నిఖిత, విష్ణుల కు పాలిటెక్నిక్ సిబ్బంది సమాచారం ఇచ్చారని తాము అక్కడికి చేరుకోక ముందే పోలీసుల ఆధ్వర్యంలో శవాన్ని పోస్టుమార్టం కోసం బోధన్ ఆసుపత్రికి తరలించడం పట్ల తల్లిదండ్రులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురు రక్షిత గత సంవత్సరం హస్నాపూర్‌లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకొని రుద్రూర్ వ్యవసాయ పాలిటెక్నిక్‌లో సీటు లభిచండంతో సంతోషించామని, తమ కూతురు వ్యవసాయ శాస్త్రవేత్తగా తమ గ్రామానికి తిరగి వస్తుందని ఎంతో ఆశతో పంపిస్తే అక్కడ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం బాధాకరంగా ఉందని, తన కూతురు మరణానికి బాధ్యులను గుర్తించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ అనుమతులు లేకుండానే మృతదేహాన్ని బోధన్ ఆసుపత్రికి పోలీసులు ఎందుకు తరలించారని ప్రశ్నిస్తున్నారు. తాము వచ్చే వరకు మృతదేహాన్ని ముట్టుకోకూడదని తాము విజ్ఞప్తి చేసిన పోలీసు అధికారులు అతి ఉత్సాహం చూయించారన్నారని విద్యార్థిణి తల్లిదండ్రులు నిఖిత, విష్ణ ఆరోపి స్తున్నారు. రక్షిత మృతికి కళాశాల వద్ద ఆందోళన చేయగాక విద్యార్థి సంఘాలు తమకు సహకరించాయని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాస్, విద్యార్థిని రక్షిత మృతిపై సమగ్రంగా విచారణ జరిపి అసలు విషయాలు బయట పెడతామని తెలిపినట్లు వారు తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నేరడిగొండ, ఆగస్టు 31: మండలంలోని రోల్‌మామడ గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలకు వెళ్తే.. మండలంలోని యాపల్‌గూడ గ్రామానికి చెందిన పెందూర్‌సుదర్శన్ జాతీయ రోడ్డు దాటుతున్న క్రమంలో నేరడిగొండ వైపు నుంచి వస్తున్న బుల్లెట్‌బైక్ ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదలో సుదర్శన్ తీవ్ర గాయాలు కాగా నిర్మల్ ఆసుపత్రికి తరలించగా ఆయన చికిత్స పొందుతు మృతి చెందినట్లు స్థాని కులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మరొకరు..

గుడిహత్నూర్, ఆగస్టు 31: మండలంలోని మాన్కపూర్ గ్రామ సమీపంలో ఉట్నూర్ వెళ్లే రహదారిపై శనివారం తెల్లవారుజాయున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం నార్నూర్ మండల కంపూర్ గ్రామానికి చెందిన కాళ్లే ప్రభు(35) అనే వ్యక్తి మాన్కపూర్‌లోని మహదేవ్ వద్ద పాలేరుగా పని చేస్తున్నాడు తెల్లవారు జామున బహిర్భూమికి వెళుతున్న సమయంలో రోడ్డు దాటుతుండగా ఉట్నూర్ నుంచి గుడిహత్నూర్ వైపు వస్తున్న కారు వెనుక నుంచి అతన్ని బలంగా ఢీకొట్టడంతో అక్కడి అక్కడే మృతి చెందిన ట్లు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతుదేహాన్ని రిమ్స్‌కు తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.















కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సామ రూపేష్‌రెడ్డి

డీపీఆర్‌వోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శుక్రవారం ఆదిలాబాద్ కేంద్రానికి వస్తున్నారని, కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మీడియా సమావేశానికి ఏర్పాట్లు చేయాలని, ముందుగా సమాచారం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆయనను అరగంట పాటు ఆరుబయటే నిలబడేలా చేసిన ఆదిలాబాద్ డీపీఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా కలెక్టర్‌కు యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి అన్నారు. ఒక రాష్ట్ర ఛైర్మన్ క్యాబినెట్ హోదా కలిగినటువంటి వ్యక్తిని ఆ విధంగా అవమానపర్చడం సరైంది కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి పట్ల ఆ విధంగా వ్యవహరించడం సమంజసం కాదని, ఆమె నిర్లక్ష్యమే కారణమని అందుకు డీపీఆర్‌ఓపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ఆదిలాబాద్ డీపీఆర్‌వోపై సమాచార శాఖ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో ప్రకాష్, తదితరులున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

బోథ్, ఆగస్టు 31: మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక చింతన అవసరమని రామాలయ కమిటీ ఛైర్మన్ జీవీ రమణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని సోనాల గ్రామంలో శ్రావణమాసం పూర్తయ్యేంతవరకు ప్రతీరోజు రాత్రి నిర్వహించిన భజన మండలి సభ్యులకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం ఎంతో పవిత్రమైనదని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సి.సదానందం, రామాలయ కమిటీ కార్యదర్శి రామగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఓ.శ్రీనివాస్, ఆర్ మధుసూధన్, కే.సుద్దోదన్ శ్రీకాంత్ ఆర్.ప్రకాష్, భోజన్న, చంద్రకాంత్, పి.చిన్నయ్య, బి.సంజయ్, భజన భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకంపై అవగాహన సదస్సు

నేరడిగొండ, ఆగస్టు 31: నేరడిగొండలోని బుగ్గారాం(బి) గ్రామంలో శనివారం గృహజ్యోతి పథకం అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో విద్యుత్ ఏడీఈ డీపీఈ వై.విజయసారధి హాజరు అయ్యారు. ఈ సదస్సు ఉద్దేశించి మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో భాగంగా గృహజ్యోతిలో సబ్సిడీ రాని వారు ఎంపీడీవో కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు పెట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రతీఒక్కరు విద్యుత్‌మీటరు ఉపయోగించుకోవాలని ఒక వేల విద్యుత్ మీటరు లేని వారు కొత్తమీటర్‌కి దరఖాస్తు పెట్టుకొని మీటరు ఏర్పాటు చేసుకోవాలని, వచ్చిన మీటర్ నెంబర్‌ని ప్రజాపాలన దరఖాస్తుకి యాడ్ చేస్తే జీరో కరెంట్ బిల్ వస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ అధికారికి సంప్రదించాలని తెలపారు. కార్యక్రమంలో డీపీఈ విద్యుత్ అధికారి (ఏఈ) యోగేశ్, నాగేంద్ర లైన్‌మన్ రాజ్‌కుమార్, విద్యుత్ విజిలెన్స్ కానిస్టేబుల్ నాగరాజు బారే, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధరల నియంత్రించడంలో కేంద్రం విఫలం

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: నిత్యవసర ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 2 నుంచి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు అరుణ్ కుమార్, కుంటాల రాములు పాల్గొన్నారు.

భూ కబ్జాలు జరగకుండా చర్యలు

● ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఛైర్మన్ జోగు ప్రేమేందర్ ● ప్లకార్డులతో కాంగ్రెస్ కౌన్సిలర్ల ప్రదర్శన ● కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ ● రసాభాసగా మారిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: పట్టణంలోని భూ కబ్జాలు జరగకుండా పుర యంత్రాంగం తరఫున పూర్తి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ జోగు ప్రేమేందర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రసాభాస చోటు చేసుకుంది. పట్టణంలోని మున్సిపల్‌కు చెందిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఆందోళనచేపట్టారు. ముందుగా మొత్తం 13 అంశాలతో కూడిన అజెండాను సమావేశంలో ప్రవేశపెట్టారు. తాంసి బస్టాండ్ వద్ద జరిగిన అక్రమంగా భవనం నిర్మిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ప్లకార్డులు ప్రదర్శించారు. అదే సమ యంలో వినాయక చవితి సమీపిస్తున్న వేల గుంతలను పూడ్చడానికి గ్రావెల్ టెండర్ ఇచ్చినప్పటికీ స్పందించని కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సభ్యులు లేవనెత్తిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్ల మర మ్మతు కోసం మొరం టెండర్ తీసుకొని పనులు చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపి కౌన్సిలర్లు మున్సిపల్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. గుంతలు పడిన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ వాటిని పూడ్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎజెండాను మున్సిపల్ సభ్యులు ఆమోదించడతో సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.




ప్లకార్డులతో నిరసన చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఆదిలాబాద్ మున్సిపల్ ఛైర్మన్)

భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

● ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న సందర్భంలో ప్రజలు వాటి వద్ద వెళ్లొద్దని కోరారు. జిల్లాలో ప్రాజెక్టులు ఓవర్ లోడ్ అయితే వెంటనే గేట్లు ఎత్తివేయాలని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




ఆదిలాబాద్ పట్టణంలో రాత్రి జోరుగా కురుస్తున్న వర్షం (ఇన్‌సెటల్ మాట్లాడుతున్న ఆదిలాబాద్ కలెక్టర్)

● ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో భారీ వర్షం

ఆదిలాబాద్ అర్బన్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి భారీవర్షం కురిసింది. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తారు స్థాయిలో ప్రారంభమైన వర్షం.. క్రమక్రమంగా రాత్రి జోరందుకుంది. ఉదయం నుంచి ఉక్కపోత ఉండగా.. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమవడంతో వాతావరణం చల్లబడింది. ఈ క్రమంలో సాయంత్రం 4గంటల సమయంలో ఒక్కసారిగా వర్షం కురిసింది. కురిసిన వర్షంతో మార్కెట్ ప్రాంతంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాలలో సైతం ఓ మోస్తారు స్థాయిలో వర్షం కురిసింది.

సర్కిల్ అధికారులతో సమీక్షా సమావేశం

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: విద్యుత్ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఈ జేఆర్ చౌహన్ అన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ జేఆర్ చౌహన్ మాట్లాడుతూ డాటా బేస్ సమాచారం ఏ లోకేషన్‌లో అయితే ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్ అయ్యే అవకాశం ఉన్న వాటిని తనిఖీ చేసి లోపాలను సవరించాలన్నారు. మరల ఫెయిల్ కాకుండా సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17వ తేదీ నుంచి నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో ఎవరైతే అర్హత ఉండి, గృహ జ్యోతి లబ్ధిపొందని వినియో గదారులపై ప్రజాపాలన కార్యక్రమంలో తమ దరఖాస్తులను ఇవ్వడానికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

'పంట రుణాలను మాఫీ చేయాలి'

బోథ్, ఆగస్టు 31: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.రెండు లక్షల రుణాలను తక్షణమే పూర్తి స్థాయిలో మాఫీ చేయాలని ఆల్ ఇండియా కిసాన్ సంఘ్ ఆదిలాబాద్ జిల్లాకార్యదర్శి చిలుక దేవిదాస్ పేర్కొన్నారు. శనివారం ఈ మేరకు తహసీల్దార్ సుభాష్ చంద్రబోస్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల అప్పులను మాఫీ చేయాలని అంతేగాక ఎలాంటి ఆంక్షలు లేకుండా మాఫీ వర్తింపజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు తక్షణం అమలు చేయాలని ఆయన ఈ సందర్భగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌కే కార్యదర్శి సిరిపురం రాందాస్, సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి బి.గోవర్ధన్ భోజన, తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగులను సన్మానిస్తున్న ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: 40 ఏళ్ల పోలీసు శాఖకు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన అధికారులను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అభినందనలు తెలిపారు. శనివారం ఉద్యోగ విరమణ పొందిన ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్సై సి.రామారావు, రూరల్ ఎస్సై మహమ్మద్ జహీరుద్దీను పోలీసులు ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి శాలువాలు కప్పి సన్మానించారు. ఆరోగ్యాన్ని ఎల్లవేళలా కాపాడుకుంటూ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఎస్పీ సూచించారు. ఇందులో పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రూరల్ పీఎస్‌లో శాంతి కమిటీ సమావేశం

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించాలని రూరల్ సీఐ ఫణిదర్ పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ముజాహిద్‌తో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు, మత పెద్దలు పాల్గొన్నారు. గణేష్ మండపాల్లో వద్ద తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్వాహకులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని వార్డ్ నెంబర్.45 భుక్తాపూర్‌లో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు. కౌన్సిలర్ బండారి సతీష్, డాక్టర్ అవినాష్, మెప్మా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త ఉండాలి

నార్నూర్: భారీ వర్షాలు కారణంగా ఇంటి చుట్టు పక్కల ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి లేని ఎడల వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని వైద్యసిబ్బంది చరణ్‌దాస్ అన్నారు. శనివారం మండలంలోని భీంపూర్ గ్రామంలో ఆర్‌ఎఫ్‌ఎస్ కార్యక్రమం భాగంగా నార్నూర్ పీహెచ్‌సీ సబ్‌సెంటర్ కొత్తపల్లి భీంపూర్ గ్రామాల వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. 65 మందికి పరీక్ష చేసి వారికి ఉచిత మందులు అందించారు. ఇద్దరికి జ్వరపీడుతుల ఆర్డీబిఎస్‌బ్లడ్‌స్మెర్ సేకరించారు. మిగిత రోగులకు టైఫాయిడ్, డెంగ్యూడయేరియా గర్భిణీ లాంటి కేసులకు మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి లార్వా కంటైనర్‌ను టైర్లు తనిఖీ చేయడం జరిగింది. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జవహర్‌గోకుల్, కైలాస్, ఈ శ్వర్, ఆశా కార్యకర్తలు పూల అరుణ పాల్గొన్నారు.

డివిజన్ కార్యాలయ ఏర్పాటుకు చర్యలు

బోథ్, ఆగస్టు 31: మండల కేంద్రంలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఎంపీడీవో జీవన్ రెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చెర్మన్ బొడ్డు గంగారెడ్డితో కలిసి భవన నిర్మాణం స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం పైన భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించిందని అందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్ల గంగాధర్, షేక్ అబ్దుల్, తదితరులు ఉన్నారు.

టాక్లిలో పోలీసుల కార్డన్‌సెర్చ్

● 42 వాహనాలు సీజ్


గ్రామస్థులకు సైబర్‌క్రైమ్స్ గురించి అవగాహన కల్పిస్తున్న పోలీసులు

బాసర, ఆగస్టు, 31 : బాసర మండలం టాక్లి గ్రామంలో పోలీసులు శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ముథోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో పోలీసుల బృందం ఉదయమే గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎలాంటి పత్రాలు లేని 42 వివిధ వాహనాలను సీజ్ చేశారు. ఇతర మరికొన్ని సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్, ఇతర నేరాల గురించి గ్రామస్తులకు అవగాహ కల్పించారు. రాబోయే వినాయక ఉత్సవాలు, జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేశారు. శాంతియుతంగా మెలగాలని, ఘటనలకు బాధ్యులైతే అనవసర పోలీసు కేసుల్లో ఇరుక్కోవాల్సి వస్తుందని పోలీసులు తెలియజేశారు. సీఐతో పాటు బాసర ఎస్సై గణేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకోసం ఏకమైన గ్రామస్థులు

బాసర, ఆగస్టు, 31: ప్రతిరోజు వచ్చే ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోవడంతో బాసర మండలం సాలాపూర్ గ్రామస్థులు ఏకమయ్యారు. గత నాలుగు రోజుల నుంచి వివిధ కారణాలతో బస్సురాకపోకలను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. రోడ్డు సరిగా లేకపోవడం కారణం తెలుసుకున్న గ్రామస్థులు శనివారం ఇంటికొకరు రహదారిని బాగు చేసే పని చేపట్టారు. గుంతలను పూడ్చి ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించారు.

ఇండియా హ్యాకథాన్

పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు


విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

బాసర, ఆగస్టు, 31: ప్రతి సంవత్సరం జరిగే స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలకు బాసర ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ఆయా రంగాల్లో ఆవిష్కరణలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. 180 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఆరుగురు విద్యార్థుల చొప్పున 30 బృందాలను సిద్ధం చేశారు. 2019, 2022 సంవత్సరంలో జరిగిన జాతీయ హ్యాకథాన్ పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు మొదటి బహుమతులను పొందారు. ఈ సారి సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు శనివారం యూనివర్సిటీ అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త సుజయ్, జ్యూరీ మెంబర్లు సీఎస్‌సీహెచ్‌వో వెంకటరమణ, రాకేష్‌రెడ్డి, నాగమణి, పీఆర్‌ఓ డా. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కల్లు దుకాణం తొలగించాలి'

నర్సాపూర్(జి), ఆగస్టు 31 : మండలంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న రోడ్డు మార్గంలో కల్లు దుకాణం ఏర్పాటు చేయరాదని శుక్రవారం తహసీల్దార్ సోమ శ్రీనివాస్‌కు డొంగుర్‌గాం గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ విద్యార్థులు, గ్రామ ప్రజలు తిరిగే డొంగుర్ వెళ్లే దారిలో ఏర్పాటు చేస్తున్నారని ఈ ప్రయత్నం మానుకోవాలని డిమాండ్ చేశారు.

పట్టుకున్నామనిపించారు

● ఖానాపూర్‌లో మూడు మొరం ట్రాక్టర్ల సీజ్ ● ఒక్కో ట్రాక్టర్‌కు కేవలం రూ. వెయ్యి జరిమానాతో వదిలిన వైనం

ఖానాపూర్, ఆగస్టు 31 : ఖానాపూర్ శివారు ప్రాంతాల నుంచి కొంత మంది నిత్యం జేసీబీలతో తవ్వకాలు చేపట్టి మొరాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ మొరం దందాను అరికట్టడంలో అధికారులు తీవ్రంగా విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముందస్తుగానే అధికారులకు సదరు జేసీబీలు, ట్రాక్టర్ల యజమానులు కలిసి ప్రతిఫలం చెల్లిస్తుండడంతో ఈ మొరం దందాను చూసిచూడనట్లు వ్యవహరిస్తూ అధికారులు 'మామూలు'గా తీసుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. శనివారం ఖానాపూర్ శివారు నుండి అక్రమంగా మొరాన్ని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఈ అక్రమ దందాను సాగిస్తున్న ట్రాక్టర్ల యజమానులకు మాత్రం కేవలం వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు తహసీల్దార్ శివరాజ్ తెలిపారు. గత కొద్ది నెలలుగా యథేచ్ఛగా అక్రమ మొరం దందా సాగిస్తున్న వారిపట్ల కొరడా ఝుళిపించాల్సిన అధికారులు కేవలం నామమాత్రపు జరిమానాలను విధించడం వెనుక పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక, మొరం దందా సాగించే అక్రమార్కులంతా వారి అక్రమ వ్యాపారం సాగించుకునేందుకు ఆయా పార్టీలలో చేరి అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా సిండికేట్ అయి ఈ వ్యాపారాన్ని సాగిస్తూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. సామాన్యులు ఇళ్లు కట్టుకునేందుకు ఇసుక తెచ్చుకుంటే రూ. 5,000 నుండి రూ. 10,000 వరకు జరిమానాలు విధించే అధికారులు కేవలం ఇలా నిత్యం వందల ట్రిప్పుల మొరాన్ని కొల్లగొడుతున్న అక్రమార్కుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఖానాపూర్ మండలంలో సాగుతున్న అక్రమ మొరం, ఇసుక దందాలపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. శనివారం అధికారులు సీజ్ చేసిన మొరం ట్రాక్టర్ల వ్యవహారాన్ని చూస్తే ఏదో పట్టుకున్నామనిపించినట్లుగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు.


శనివారం రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన మొరం ట్రాక్టర్లు

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


నల్లపోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు భూమి చేస్తున్న ఎమ్మెల్యే

దస్తురాబాద్, ఆగస్టు 31 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని దేవునిగూడెం గ్రామంలో 9 లక్షల 50 వేల నిధులతో నిర్మించనున్న నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. నాయకులు గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా పాటుపడాలని పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పల్లెబాట, పొద్దు పొడుపు - బొజ్జన్న అడుగు (మార్నింగ్ వాక్) ఫోన్ ఇన్ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. త్వరలో ప్రజా పాలన కార్యక్రమం ఉంటుందని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ అధ్యక్షుడు నరేష్, నాయకులు అంజన్న, కిషన్, శ్రీనివాస్, రమేష్‌రావు, మల్లికార్జున్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకం

నర్సాపూర్(జి), ఆగస్టు 31 : దేశంలో బీజేపీ పటిష్ఠతకు సభ్యత్వ నమోదు అత్యంత కీలకమని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, మండల సభ్యత్వ నమోదు పరిశీలకుడు ఠాకూర్ అర్జున్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బర్కుంట నరేందర్, గుండోళ్ళ దత్తురాం, శ్రీకాంత్‌రెడ్డి, నార్వాడే ప్రవీణ్ పటేల్, వినోద్‌రెడ్డి, ఆనంద్, నారాయణ, మహేశ్, రవీందర్, హన్మాండ్లు పాల్గొన్నారు.

తానూర్‌లో సభ్యత్వ నమోదు కార్యశాల

తానూర్ , ఆగస్టు 31 : మండల కేంద్రం తానూర్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాలను మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తల సమన్వయం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ బి. సోమనాథ్, కో కన్వీనర్ గోప కైలాష్, బి, మారుతి, సీనియర్ నాయకులు శివాజీ పాటిల్, నారాయణ బీజేపీ కార్యకర్తలు ప్రతినిధులున్నారు.

మహాదేవుని ఆలయంలో మహా అన్నదానం

తానూర్ , ఆగస్టు 31 : మండలంలోని భోరిగాం గ్రామ సమీపంలో గల బాలాజీ గుట్టపైన మహాదేవుని ఆలయ ప్రాంగణంలో శ్రావణ శనివారం ఆఖరురోజు కావడంతో అన్నదానం నిర్వహించారు. ఉదయం మహాదేవునికి విఠల రుక్మిణీ మాతకు వెంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకంతో పాటు పూజలు చేసి హారతి నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆయా గ్రామాల భక్తులు స్వామివారి పాటలతో భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావుపాటిల్, మండల బీజేపీ అధ్యక్షులు యాతాళం చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు చక్రధర్‌పటేల్, మారుతి, సీనియర్ నాయకులు శివాజీ, లక్ష్మారెడ్డి, ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

చాతా గ్రామంలో కార్డన్‌సెర్చ్

కుభీర్, ఆగస్టు 31 : మండలంలోని చాతా గ్రామంలో శనివారం సాయంత్రం కార్డన్‌సెర్చ్ నిర్వహించినట్లు భైంసా రూరల్ సీఐ నైలు తెలిపారు. తనిఖీల్లో సరైన ధృవీకరణ పత్రాలు లేని 52టూవీలర్స్ ఫైన్‌కట్టించుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవీందర్, శ్రీనివాస్, భాస్కర్‌చారి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విధుల్లో క్రమశిక్షణకు పరేడ్ నిర్వహణ

● నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల


పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

నిర్మల్ కల్చరల్, ఆగస్టు 31 : పోలీసు సిబ్బంది పరేడ్ క్రమం తప్పకుండా చేస్తే క్రమశిక్షణతో పాటు శారీరక ధృడత్వం వృద్ధి చెందుతుందని ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శనివారం జిల్లా పోలీసు ఆర్మ్ రిజర్వు కార్యాలయంలో పరేడ్ నిర్వహించారు. పోలీసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు దర్బార్ నిర్వహించారు. పోలీసుల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ

దిలావర్‌పూర్, ఆగస్టు 31 : రేషన్ కార్డుల్లో పేర్లు లేని, బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్లలో పొరపాట్ల కారణంగా రుణమాఫీ కానీ రైతుల వివరాలను శనివారం వ్యవసాయ అధికారులు సేకరించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల నుంచి వివరాలతో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాన్ని స్వీకరించారు. రుణ మాఫీ కానీ రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అందరికీ రుణ మాఫీ జరుగుతుదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ సప్పల రవి, ధని రవి, రైతులు పాల్గొన్నారు.

3న పోలీసుల ఆధ్వర్యంలో జాబ్ మేళా

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆదిలాబాద్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించ తలపెట్టినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 3న జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని, అభ్యరులు పదో తరగతి ఉత్తీర్ణులు, వయసు 18 నుంచి 35 సంవతరాల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట అన్నిరకాల ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలని పేర్కొన్నారు.


● జిల్లాకేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం



వెక్కిరిస్తున్న.. ఖాళీలు

- జిల్లాలోని వ్యవసాయ శాఖలో పెద్దసంఖ్యలో ఖాళీలు
- విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపని జేడీఏ
- ఇన్‌చార్జి అధికారితో నెట్టుకొస్తున్న వైనం
- పలు మండలాల్లో ఏవో (వ్యవసాయ శాఖ అధికారులు) పోస్టులు సైతం ఖాళీ
- అన్నదాతలకు కరువవుతున్న సలహాలు, సూచనలు
- అయినా.. పట్టించుకోని పాలకులు, జిల్లా ఉన్నతాధికారులు
- జిల్లావ్యాప్తంగా ఈ సీజన్‌లో 5.72లక్షల ఎకరాలలో సాగవుతున్న వివిధ పంటలు

ఆదిలాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలో వ్యవసాయ శాఖలో ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. ఎంతో కీలకమైన వ్యవసాయ శాఖను ఇన్‌చార్జీ అధికారితోనే నెట్టుకొస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఇన్‌చార్జీ పాలనలోనే వ్యవసాయ శాఖ కొనసాగడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ యేడు జూన్, జూలై మాసాలలో విత్తనాల సరఫరాపై అధికారులు చేతులెత్తేయడంతో రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే ప్రభుత్వం చేపడుతున్న పంటల రుణమాఫీ ప్రక్రియలోనూ వ్యవసాయ శాఖాధికారుల నిండు నిర్లక్ష్యమే కనిపించింది. సరైన జాబితాను ప్రభుత్వానికి పంపించక పోవడంతో ఎందరో మంది రైతులకు రుణమాఫీ వర్తించక ఇబ్బందులకు గురవుతున్నారు. పూర్తిస్థాయి జిల్లా అధికారి లేకపోవడంతోనే వ్యవసాయ శాఖ పనితీరుపై సర్వత్రా విమర్శలకు దారి తీస్తోంది. వానాకాలం సీజన్‌లో జిల్లావ్యాప్తంగా పత్తి, సోయా, కంది, మొక్కజొన్న, జొన్న, వరి, ఇతర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. ఈ సీజన్‌లో 5లక్షల 72వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. అయితే సరిపడా అధికారులు లేకపోవడంతో పంటల సాగు సర్వే ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. అలాగే ఎరువులు, రసాయన మందుల దుకాణాలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుపుతున్నారు. దీంతో అసలు ఏది నకిలీ? ఏది అసలు? తెలియక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖలో సగానికి పైగా పోస్టులు ఖాళీ అయినా.. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులకు పట్టింపే లేకుండా పోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మళ్లీ ఇన్‌చార్జీ అధికారే..

కీలకమైన వ్యవసాయ శాఖకు మళ్లీ ఇన్‌చార్జీ అధికారినే నియమించారు. గతంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారిగా పని చేసిన పుల్లయ్య బదిలీపై ఖమ్మం జిల్లాకు వెళ్లారు. వరంగల్ జిల్లా నుంచి వ్యవసాయ శాఖాధికారిగా డి.ఉషా జిల్లాకు బదిలీ అయ్యారు. కాణబుూ ఇప్పటి వరకు విధుల్లో చేరలేదు. దీంతో బోథ్ ఏడీఏగా పని చేస్తున్న శ్రీధర్‌బాబును జిల్లా ఇన్‌చార్జీ అధికారిగా నియమించారు. వరంగల్ వ్యవసాయశాఖ అధికారి డి.ఉషా జిల్లాకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. దీంతో మళ్లీ ఇన్‌చార్జీ అధికారితోనే వ్యవసాయ శాఖను నెట్టుకొచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అదేవిధంగా మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాకు వచ్చి విధులు నిర్వహించేందుకు ఇతర జిల్లాల అధికారులు ముందుకు రావడం లేదని అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. జిల్లాకు బదిలీ అయిన డి.ఉషా జేడీఏ విధుల్లో చేరుతారో? లేదో? అధికారులే స్పష్టంగా చెప్పలేని పరిస్థితి కనిపిస్తోంది.

7 మండలాలకు ఏవోలు లేరు

వ్యవసాయ శాఖ పనితీరును మెరుగు పరిచేందుకు గత ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది. దీంతో ప్రతీ మండలంతో పాటు క్లస్టర్లకు వ్యవసాయ శాఖాధికారులను నియమించారు. దీంతో రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాల ను పకడ్బందీగా అమలు చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే వ్యవసాయ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. దీంతో జిల్లా నుంచి ఇతర జిల్లాలకు ఏఓలు, ఏడీఏలు బదిలీపై వెళ్లారు. అంతేకాకుండా జిల్లాలో మొత్తం 18 మండలాలకు గానూ ప్రస్తుతం 7మండలాలకు వ్యవసాయ శాఖ అధికారులు (ఏవో) లేరు. ఇందులో బజార్‌హత్నూర్, బేల, బోథ్, మావల, నార్నూర్, నేరడిగొండ, సిరికొండ మండలాలకు ఏవోలు లేకపోవడంతో ఇతర మండలాల ఏవోలకు అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో పని భారం పెరిగిందంటూ అధికారులు పేర్కొంటున్నారు. అలాగే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించేందుకు మండలాల వారీగా అధికారులను నియమించారు. అదేవిధంగా ఏవోల ఖాళీలతో ఏఈఓలకే అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నారు.

కొరవడుతున్న పర్యవేక్షణ

జిల్లాలో పూర్తిస్థాయి జేడీఏతో పాటు పలువురు ఏవోల పోస్టులు ఖాళీ కావడంతో పర్యవేక్షణ కొరవడుతుంది. దీంతో రైతులకు సలహాలు, సూచనలు కరువవుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం రుణమాఫీ అమలు గందరగోళంగా మారింది. దీనిపై ఎన్నో అనుమానాలు, అపోహలు రైతుల్లో ఉన్నాయి. కానీ మండల స్థాయి అధికారులు లేకపోవడంతో సమస్యలు సత్వర పరిష్కారం కావడం లేదు. గ్రామస్థాయిలో ఏఈవోలు సరైన సమాధానం చెప్పక పోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. అలాగే పంటల సాగు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పత్తి, సోయా పంటలు పూత, కాత దశలో కనిపిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలను చీడపీడలు చుట్టుముట్టి పంటలపై ప్రభావం చూపుతున్నాయి. దీంతో రైతులు విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారి చేస్తూ నష్టపోతున్నారు. అధికారుల సలహాలు, సూచనలు లేకపోవడంతో వ్యాపారులు ఇచ్చిందే మందుగా మారింది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో నకిలీ మందుల విక్రయాలు సైతం జోరుగానే సాగుతున్నాయి.



సంక్షిప్త సమాచారం


పాఠశాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలీం

నేరడిగొండ, ఆగస్టు 31: మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలు లక్కంపూర్‌ను తహసీల్దార్ ఎంఏ.కలీం సందర్శించారు. ఈ సందర్భంలో తరగతి గదులను పరిశీలించారు. కష్టపడి చదవాలని, వర్షాకాలపు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణ, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆయన వెంట ఎంఆర్ఐ నాగోరావ్, పీఎస్ హెచ్ఎం ఉత్తమ్ రావు, వార్డెన్ స్వప్నశీల, ఉపాధ్యాయులున్నారు.

'ఆదివాసీల పట్ల చిన్నచూపు'

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31 ఆదివాసీలపై అగ్రకులాలు చిన్నచూపు చూస్తున్నారని ఆదివాసీ భారత్ మహాసభ(ఏబీఎం) రాష్ట్ర అధ్యక్షుడు కినక సురేష్ అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం ప్రారంభోత్సవానికి ఆదివాసీ ఎంపీ, ఎమ్మెల్యేలను అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. కేవలం ఆదివాసీల పట్ల చిన్నచూపేనని, వారి తీరు పట్ల నిరసిస్తూ సంఘాల నాయకులతో చర్చించి జిల్లా బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఇందులో జాతీయ ఉపాధ్యక్షుడు గెడం మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గెడం దీపక్, కార్యదర్శులు మెస్రం దినేష్, పెందూర్ శేఖర్, మహిళ విభాగం అధ్యక్షురాలు కుమ్రం పద్మ, ప్రధాన కార్యదర్శి టీ.తులసి, కార్యదర్శి జి.శిరీషా, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి సీతక్కను కలిసిన కంది శ్రీనివాస్ రెడ్డి

'రైతులకు న్యాయం చేస్తాం'

ఆదిలాబాద్ రూరల్, ఆగస్టు 31: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని రామాయి గ్రామా శివారులో నిర్మించనున్న రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మంత్రి సీతక్క అన్నారని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాగా ఈ విషయమై హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అలిచెట్టి నాగన్న, తదితరులున్నారు.

ఏజెన్సీలో పొలాల అమావాస్య సందడి

● మార్కెట్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న పండుగ వస్తు, సామగ్రి ● పిల్లల కోసం పాఠశాలలకు తరలివచ్చిన తల్లిదండ్రులు



ఉట్నూర్‌లో ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు



మార్కెట్లో అమ్మకానికి పెట్టిన ఎడ్ల అలంకరణ వస్తువులు

ఉట్నూర్, ఆగస్టు 31: జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో పొలాల అమావాస్య సందడి నెలకొంది. శ్రావణమాసం ముగింపు సందర్భంగా బాధ్రపద మాసం ప్రారంభంలో వస్తున్న అమావాస్యను పురస్కరించుకొని నిర్వహించే పొలాల పండుగ (ఎడ్లపండుగ) కోసం ఐటీడీఏ అధికారులు సైతం ఐచ్చిన సెలవు ప్రకటించారు. కాగా, సెప్టెంబరులో వచ్చే రెండవ శనివారం వర్కింగ్ డేగా ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. పొలాల పండుగ సందర్భంగా వ్యాపారులు అలంకరణ వస్తువులు సిద్ధం చేశారు. వానాకాలం పంటల సీజన్ ప్రారంభం నుంచి రైతులు తమ పశువులతో పంట పొలాల్లో పనులు చేయించుకుని పంటలు పండిస్తున్నారు. పొలాల అమావాస్య సందర్భంగా తమకు ఉన్న పశువులను శుభ్రంగా కడిగి రంగులు అద్ది, అలంకరణ వస్తువులతో అలంకరించి హనుమాన్ మందిరాలకు తీసుకువెళ్లి ప్రదక్షిణలు చేయిస్తారు. ఆ తర్వాత ఇంటికి వచ్చాక ఎడ్లకు మంగళహారతులు పట్టి, ప్రత్యేక నైవేద్యాలు పెట్టి పూజించడం హిందూ సంప్రదాయకంగా వస్తుంది. ఉట్నూర్ ఏజెన్సీలోని గిరిజనులు, గిరిజనేతరులు పొలాల పండుగను సోమవారం ఘనంగా నిర్వహించుకోనున్నారు.


గుడిహత్నూర్ సంతలో వస్తువులు కొనుగోలు చేస్తున్న రైతులు

● పిల్లల కోసం తరలివచ్చిన పేరెంట్స్

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహలలో చదువుకుంటున్న తమ పిల్లలను పొలాల పండుగకు తీసుకువెళ్లడానికి తల్లిదండ్రులు ఆశ్రమ పాఠశాలల బాట పట్టారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలలకు చేరుకొని తమ పిల్లలను పండుగకు పంపించాలంటూ నిర్వాహకులను కోరుతున్నారు. ప్రతియేటా రెండు రోజులు పొలాల అమావాస్య పండుగకు సెలవులు ఇస్తుండడంతో తాము వచ్చామని పోషకులు పేర్కొంటున్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఉన్నతాధికారులకు సమాచారం అందించి పాశాలలకు పేరెంట్స్ వచ్చారని, వారి పిల్లలను పండుగకు పంపించాలని కోరుతండడంతో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్త సూచన మేరకు సెప్టెంబరు మాసంలో వచ్చే రెండవ శనివారం రోజున పని దినంగా భావిస్తూ సోమవారం పొలాల అమావాస్య సెలవు ప్రకటించాలని డీడీని ఆదేశించారు. దీంతో పాఠశాలకు వస్తున్న పిల్లల తల్లిదండ్రుల వద్ద కాగితం రాయించుకొని వారి వెంట పిల్లలను పంపించాలని, తిరిగి పండుగ అయిన మరుసటి రోజు పాఠశాలలకు వచ్చేలా చూసుకోవాలని ఉన్నత అధికారులు ఆదేశించడంతో ఆయా పాఠశాలల డిప్యూటీ వార్డెన్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ విద్యార్థులను ఇళ్లకు పంపిస్తున్నారు.

● గుడిహత్నూర్‌లో జోరుగా కొనుగోళ్లు

గుడిహత్నూర్: మండలంలోని ఆయా గ్రామాల రైతులు పొలాల పండుగకు సిద్ధమవుతున్నారు. పండుగకు ముందు ఎడ్ల అలంకరణకు సంబంధించి వస్తు సామ గ్రి కొనుగోళ్లతో రైతులు బిజీబిజీగా ఉన్నారు. పండుగ రోజు పశువులను అందంగా అలంకరించేందుకు కావాల్సిన వివిధ రకాల వస్తువులైన కొత్త తాళ్లు, గంటలు, పూలమాలలు, తదితర వస్తువులు కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. పండుగ రోజు ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి.. ఊరేగింపుతో వచ్చి ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించడం ఆనవాయితీ వస్తోందంటున్నారు.


ఇంద్రవెల్లిలో అన్నాబాహు సాఠే జయంతి వేడుకలు

ఘనంగా అన్నాబాహు సాఠే జయంతి

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: లోక్ షాహీర్, సాహిత్య సామ్రాట్ అన్నాబాహు సాఠే 104వ జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డు ఎదురుగా అన్నాబాహు సాఠే సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ, అంబేద్కర్, కొమురం భీం, అన్నాబాహు సాఠే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు కాంబ్లే బాల్‌రాజ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలను చైతన్యవంతం చేసిన అన్నాబాహు సాఠే కృషిని అందరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కుల వివక్ష నిర్మూలన కోసం నిరంతరం పోరాడిన మహా యోధుడని కొనియాడారు. నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి అందారే బాలాజీ, కాంబ్లే సునీల్, నగేష్, లింగంపల్లి రాజన్న, కాంబ్లే రాందాస్, మోతేవార్ సంబాజీ, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా బీఎడ్ కౌన్సెలింగ్ : ప్రిన్సిపాల్

ఉట్నూర్, ఆగస్టు 31: ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలోని బీఎడ్ కళాశాలలో 2024-26 విద్య సంవత్సరం కోసం నిర్వహించిన ప్రవేశాల కౌన్సెలింగ్ శనివారం సజావుగా సాగిందని గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జీ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ వసంతరావు, ప్రిన్సిపాల్ మేస్రం మనోహర్‌లు తెలిపారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న బీఎడ్ కళాశాలలో మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. గణితంలో 25, భౌతికశాస్త్రంలో 10, జీవశాస్త్రంలో 25, సోషల్ స్టడీస్‌లో 40 సీట్లు మెరిట్ ఆధారంగా వచ్చిన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో 2008లో బీఎడ్ కళాశాలను గిరిజనుల ఓసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇక్కడ చదువుకుంటున్న ఛాత్రోపాధ్యాయులు మారుమూల గిరిజన గ్రామాలలో ఉన్న తమ పిల్లల కోసం కష్టపడి చదవులు చెప్పాలన్నారు. గిరిజనులందరూ అక్షరాస్యులుగా ఎదిగితేనే అభివృద్ధి పథంలో పయనిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి దామోదర స్వామి, లెక్చరర్లు మాణిక్‌రావు, జగన్, జాదవ్‌కపిల్, రాథోడ్ సుష్మిత, రామారావు, రాందాస్, రవి, మడావి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో..
ఎస్సీ మహర్‌లకు అవకాశం కల్పించండి

● భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్


ఇంద్రవెల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న భీం ఆర్మీ నాయకులు

ఇంద్రవెల్లి, ఆగస్టు 31: జిల్లాలో త్వరలో నియామకాలు చేపట్టే నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ మహర్‌లకు కేటాయించాలని భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు పరత్వాగ్ సందీప్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పని చేసిన వారికి అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కుటుంబాలను సైతం పక్కనపెట్టి శాయశక్తుల కష్టపడి పని చేసిన వారిని గుర్తించి వారికి పదవులను ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న ఎస్సీ మహర్‌లకు కనీసం నామినేటెడ్ పదవుల్లోనైనా న్యాయం జరగాలన్నారు. ఈకార్యక్రమంలో భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతీష్, నాయకులు పరత్ వాగ్ దత్త, కాంబ్లే విక్రమ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.